నేడు నగరానికి తాగునీటికి అంతరాయం : నగర పాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : మధుపాడ వాటర్ రిజర్వాయర్ నుండి విజయనగరానికి నీటి పంపిణీ జరపాల్సిన 750 కే.వి ట్రాన్స్ఫార్మ ర్ మరమత్తులకు గురైందని, దీంతో నగరంలో కొన్నిచోట్ల గురువారం,శుక్రవారం తాగునీటి పంపిణీకి అంతరాయం ఏర్పడిందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్ మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పనులు పూర్తయిన వెంటనే ఆయా ప్రాంతాలకు నీటి పంపిణీ యదాతథం చేస్తామని తెలిపారు. 30,35, 36, 38, 39, 40, 45, 46, 47, పూర్తి డివిజన్లలలో, 41 44 డివిజన్లో కొన్ని ప్రాంతాలలో తాగునీటి పంపిణీకి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటి పంపిణీ చేపడతామన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజలు సహకరించాలని కోరారు.

ఛలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అధ్యక్షురాలు కే.స్రవంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 19న జరిగే చలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగేమహా ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కే స్రవంతి అన్నారు. గురువారం పట్టణంలో పలు పాఠశాలల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథక కార్మికులకు కరపత్రాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అనేక ఇబ్బందులు పడుతూ కేవలం సేవా దృక్పథంతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథక కార్మికులు ఎన్ని ప్రభుత్వాలు మారినా నేటికీ అన్యాయానికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యార్థులకు మెనూ మార్చడంవల్ల కార్మికులపై అదనపు భారం పడుతుందన్నారు. వంటకు సరిపడా గ్యాస్ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఉచితంగా సరఫరా చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులను రాజకీయ వేధింపులకు గురి అవుతున్నారని కావున కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం రాగిజావ కు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని, కార్మికులందరికీ నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. భోజన పథక కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం లేకపోవడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే కార్మికులందరికీ న్యాయం చేస్తామని చెప్పి నేటికీ మధ్యాహ్న భోజన పథక కార్మికులకు ఎటువంటి న్యాయం చేయకపోవడం బాధాకర మన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 19 జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉండే మధ్యాహ్న భోజన పథక కార్మికులంతా హాజరవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కె రాజి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగులో తొలి రచయత్రి మొల్లమాంబ

ఘనంగా మొల్లమాంబ జయంతి

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : తెలుగులో తొలి కావ్యం రచించిన రచయత్రి మొల్లమాంబయని, ఆమె చరిత్ర భావితరాల వారికి తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ప్రముఖుల్ని స్మరించుకునేటప్పుడు వారి ఘనతను మాత్రమె మాట్లాడుకోవాలని, వారి కులాన్ని బట్టి గౌరం ఇవ్వకూడదని తెలిపారు. కవయత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతిని వెలిగించి, మొల్ల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల అనేక మంది ప్రముఖుల జయంతులు, వర్ధంతులు జరుపుకుంటూ వారిని స్మరించుకోవడం జరుగుతోందని, ఇతువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావితరాలకు గొప్పవారి గురించి తెలియజేసిన వారం అవుతామని అన్నారు. మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. మార్కెట్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ 16 వ శతాబ్దం లోనే 881 పద్యాలు 5 రోజుల్లో రాసిన మొల్లమాంబ రామాయణాన్నే కాకుండా కుల వివక్ష పై అనేక పుస్తకాలు రాసారని పేర్కొన్నారు. శాలివాహన కులానికి చెందిన ప్రతినిధులు మొల్లమాంబ జీవిత చరిత్ర పై ప్రసంగించారు. ఈ సమావేశం లో ఇంచార్జ్ జే.సి, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి పెంటోజి రావు , డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, కొప్పుళ వెలమ రాష్ట్ర డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు, బి.సి కార్పొరేషన్ అధికారులు, సంక్షేమ వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

మే నెలాఖరికి రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం పనులు పూర్తి

నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ మన్నెపురి

విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరం టు పాలకొండ మార్గమధ్యంలో చీపురుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణం మార్చి నెలకి పూర్తవుతుంది అని బిజెపి చీపురుపల్లి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు తెలిపారు. విజయనగరం పాలకొండ ఆర్వోబి సమస్యపై స్పందించిన భారతీయ జనతా పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ కోకన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి ఆర్వోబి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. అందుకు కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. కిషన్ రెడ్డి చొరవతో ఆర్వోబి పనులు ప్రారంభమై రెండు సంవత్సరాలు పూర్తయిన బ్రిడ్జి నిర్మాణ వ్యయాన్ని సైతం పెంచి ప్రజలందరికి సౌకర్యం దృష్ట్యా 16.91 కోట్లు మంజూరు చేశారన్నారు. అయినప్పటికి ఆర్వోబీ బ్రిడ్జి అందుబాటులోకి రావకపోవడంతో అనేక గ్రామాల ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, బస్సులు, అంబులెన్సులు, రవాణా సైతం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని బీజేపీ చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వినర్ మన్నెపూరి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని రైల్వే స్పెషల్ ఆఫీసర్ డిఆర్ఎం బ్రిడ్జి నిర్మాణ పనులపై ఆరా తీసినట్లు తెలిపారు. త్వరతగతిన పనులుచేసి బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకొని రావాలని ఆయన కోరారు. దానికి స్పందించిన ఈస్ట్ కోస్ట్ రైల్వే శాఖ అధికారులు ఆర్వోబి ఘట్టర్ పనులు పూర్తి చేసాము, దానికి సంబంధించి లక్నో ఆర్‌డిఎస్‌ఓ సంస్థ వారి ఇన్స్పెక్షన్ పూర్తి అయినది అని, ఆర్వోబి మే చివరి నాటికీ పూర్తి చేయగలమని రైల్వే శాఖ అధికారులు అధికారికంగా వెల్లడించి లేఖ ఇచ్చి నట్లు మన్నెపూరి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, చీపురుపల్లి నియోజకవర్గం ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మన్నెపూరి తెలిపారు.

నివేదికకు విరుద్ధంగా అక్కడ పరిస్థితులు ఉన్నాయి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయనగరం నియోజకవర్గంలో టిడ్కో గృహాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభలో పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన టిడ్కో గృహాల లబ్ధిదారుల జాబితాలో గత వైసిపి ప్రభుత్వం అనేక అవకతవకలు చేసిందని అన్నారు. పేర్లు మార్చి వేరొకరు పేర్లతో గృహాలను కేటాయించిందని దీనివలన ముందుగా %భాహీ% సైట్ లో నమోదు కాబడిన వారికి భవిష్యత్తులో ఇంటి కొరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదని వారి పేర్లను సదరు %భాహీ% సైట్ నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వారు ప్రభుత్వానికి కొంత మొత్తాన్ని కూడా చెల్లించడం జరిగిందని వాటిని కూడా తిరిగి చెల్లించవలసిన అవసరం ఉందని కోరారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్లో జరిగిన 20 సూత్రాల కమిటీ సమావేశంలో సదరు శాఖకు సంబంధించిన అధికారులు 100% నీరు, విద్యుత్తు, రహదారులు, ఉన్నట్టు నివేదిక ఇచ్చారని కానీ వారి నివేదికకు విరుద్ధంగా అక్కడ పరిస్థితులు ఉన్నాయని తను స్వయంగా పరిశీలన చేసిన సందర్భంగా తెలిసిందని అన్నారు. సారిపల్లి టిడ్కో గృహ సముదాయాల వద్ద కనీసం రహదారి సౌకర్యం లేదని అందువలన ప్రమాదాలు జరుగుతున్నాయని ,ఇటీవల మేము సందర్శించిన తర్వాత విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే సోనియా నగర్ టిడ్కో సముదాయాల వద్ద కనీసం వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా చేయలేదని అన్నారు. మూడో అంతస్తులో ఉన్న పద్మావతి అనే మహిళ నీటిని బకెట్ న ప శ య ం తో తోడుకుంటూ జీవన సాగిస్తున్నారని అన్నారు. దివ్యాంగులు కూడా నివాసంలో ఉంటున్నారని పారిశుధ్య నిర్వహణకు సదుపాయాలు కూడా లేవని వర్షాలు పడే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన రక్షణ కూడా లేదని ఈ విధంగా కనీస సదుపాయాలు లేకుండా ప్రజలు ఎలా జీవించగలరని అందుచేత లబ్ధిదారులు అందరు నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మాదకద్రవ్యాలపట్ల 'సంకల్పం' కార్యక్రమానికి ప్రతిష్ఠాత్మకమైన స్కాచ్ అవార్డు : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసులు చేపట్టిన సంకల్పం కార్యక్రమంకు ప్రతిష్ఠాత్మకమైన స్కాచ్ అవార్డు లభించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలను 'సంకల్పం' కార్యక్రమం ఇస్తున్న ఫలితాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి 'స్కాచ్' అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పోలీసులు డ్రగ్స్ నియంత్రణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారన్నారు. చివరకు విజయనగరం జిల్లా పోలీసుశాఖ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమాలతో సంతృప్తి చెంది, ప్రతిష్ఠాత్మకమైన స్కాచ్ అవార్డుకు ఎంపిక చేసారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్దేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు ప్రత్యేకంగా "సంకల్పం" కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. మాదక ద్రవ్యాల అలవాటుతో విద్యార్థుల భవిష్యత్తు ఏవిధంగా నాశనం అవుతున్నది విద్యార్థులకు వివరించి, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరం చేయడం, మాదక ద్రవ్యాల అలవాటు ప్రారంభంలో ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి కౌన్సిలింగు నిర్వహించి, డీ అడిక్షన్ సెంటర్లకు పంపి, చికిత్స అందించి, తిరిగి వారిని సన్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని విద్యా సంస్థలను పోలీసు అధికారులు, సిబ్బంది సందర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరుతూ, మాదక ద్రవ్యాలను సేవించడం వలన వారి భవిష్యత్తు ఏవిధంగా నాశనమవుతున్నదో తెలిపే లఘు చిత్రాలను ప్రదర్శించి, పవర్ పాయింట్ ప్రెజెంటేషనుతో వారికి అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నామన్నారు. కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి, మాదక ద్రవ్యాల అలవాటు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారిలో చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాల ప్రభావం వలన కుటుంబం, మానవ సంబంధాలు, ఆరోగ్యం, విద్య, ఆర్థికంగా ఏవిధంగా విచ్ఛిన్నమవుతున్నారు, న్యాయపరమైన చిక్కులు ఏర్పడి, చివరికి క్రిమినల్ కేసుల్లో నిందితులుగా మారుతున్నది వివరిస్తున్నామని తెలిపారు.

సిపిఎం గర్ల్స్ హైస్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలి : ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బొబ్బిలి పట్టణంలో ఉన్న వందేళ్ళ చరిత్ర కలిగిన సిబిఎం గర్ల్స్ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూర వాసు, కోట అప్పన్న డిమాండ్ చేశారు గురువారం దాసరి నాగభూషణ్ అమర్ భవన్ లో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పూర్తి కావడంతో వచ్చే విద్యా సంవత్సర కాలానికి స్కూల్ గుర్తింపు రెన్యువల్ అవ్వకపోతే విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి సిబిఎం స్కూల్ గుర్తింపు రెన్యువల్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అప్పటి స్కూల్ కరస్పాండెంట్ అయిన రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రజా సంఘాలు విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం వలన కలెక్టర్ స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్ ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు అప్పట్లో స్కూల్ కరస్పాండెంట్ రత్న కుమార్ ట్రస్ట్ సభ్యులకు ఎవరికీ తెలియకుండా చీపురుపల్లి రిజిస్టర్ ఆఫీసులో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. స్కూల్ గుర్తింపుతో సక్రమంగా నడుస్తున్న కాలంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం చట్ట విరుద్ధం కావునజిల్లా కలెక్టర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే స్కూల్ గుర్తింపు రెన్యువల్ కొరకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వెలగాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో ఉత్తరా వెల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గ్రామానికి చెందిన గొర్లి శ్రీరాములు, చాపెన గౌరమ్మల పూరిల్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న విజయనగరం రెడ్ క్రాస్ సొసైటీ వారు అగ్ని ప్రమాద బాధితులకు వంట సామాన్లు బాక్స్, తార్పాను, రగ్గు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ అరుణ్ కుమారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎం రాము, సిహెచ్ మన్మథరావు, గ్రామ పెద్దలు మండల రమణ మోహన్‌రావు(చంటి), కర్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ కాంపిటీషన్స్‌లో చినబంటుపల్లి విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-మెరకముడిదాం : భారతీయ విజ్ఞాన సాంకేతిక మండలి ప్రతి సంవత్సరము నిర్వహిస్తున్న ఇన్స్పైర్ కాంపిటీషన్స్ 2024 25 సంవత్సరంలో మండలంలోని మండల పరిషత్ ప్రాథమికోనిత పాఠశాల చిన బంటుపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లోచర్ల ధనలక్ష్మి, దాసరి ఝాన్సీలు ఈ ఇన్స్పైర్ కాంపిటీషన్స్‌కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆల్తి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబుతోపాటు విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థులను అభినందించారు. భారతీయ విజ్ఞాన మండలి నుంచి ప్రాజెక్ట్ డెవలప్మెంట్ నిమిత్తం ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయలు ప్రైజ్ మనీ ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

ముమ్మరంగా బోర్లు మరమ్మతులు

విశాలాంధ్ర-కొత్తవలస : క్రాస్ ప్రోగ్రాంలో భాగంగా కొత్తవలస మండలంలోని వివిధ గ్రామాల్లో ఆర్డబ్లూఎస్ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది ముమ్మరంగా బోర్లు మరమత్తు పనులు చేపట్టారు. మండలంలో 25పంచాయితీలకు గానూ ప్రస్తుతం 12పంచాయితీల్లో 326 బోర్లు పరిశీలించినట్లు ఆర్డబ్లూఎస్ ఏఇ సత్యకిశోర్ తెలిపారు. అందులో 88బోర్లు మరమతులకు గురైనట్లు గుర్తించి వాటిని క్రాస్ ప్రోగ్రాంలో భాగంగా రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకోచ్చామన్నారు. మిగతా 13పంచాతీల్లో సర్వే చేసినట్లు ఆయన వివరించారు. ఏప్రిల్17 వరకూ నిర్వహించనున్న క్రాస్ ప్రోగ్రాంలో ఆయా గ్రామాల్లో బోర్లు, తాగునీటి పథకాలను పూర్తీ స్థాయి వినియోగంలోకి తీసుకొచ్చి వేసవిలో ప్రజలకు తీగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

విశాలాంధ్ర-బాడంగి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు కంటి తనిఖీలు గురువారం చేపట్టి దృష్టిలోపం ఉన్న 15 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు అందజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్స్, టీవీలకు దూరంగా ఉండి పోషకాహారం తీసుకుంటే దృష్టి సమస్యలు మనదరికి చేరవని కంటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవినీతి అధికారిని ఎలా కొనసాగిస్తున్నారు...

జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ ఘంటానా

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ఆర్ఇసిఎస్‌లో లక్షలాది రూపాయల కుంభకోణానికి పాల్పడిన అవినీతి అధికారి, ఆర్ ఇసిఎస్ఎండి పిల్లి రమేష్ ను పాలకులు,అధికారులు, అధికారంలో ఎలా కొనసాగిస్తున్నారని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటల అప్పారావు ప్రశ్నించారు. గురువారం నాడు చీపురుపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడారు. చీపురుపల్లి ఆర్ఇసిఎస్లో ఉద్యోగాల నియామకాల కొరకు నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలను అమ్ముకొని లక్షలాది రూపాయల కుంభకోణానికి పాల్పడిన ఎండి పిల్లి రమేష్ ను గత ఎనిమిది ఏళ్లుగా అదే పదవిలో అధికారులు పాలకులు ఎందుకు కొనసాగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఆర్ ఇ సి ఎస్ లో జరిగిన టెండర్ల కుంభకోణంలో కూడా ఎండి రమేష్ పాత్ర ఉందన్నారు. ఆయన అక్రమాల పైన విజిలెన్స్ అధికారులు దర్యాప్తులు జరిపినప్పటికీ దర్యాప్తులో నిజాలు తేలినప్పటికీ ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ నాయకులకు వత్తాసు పలకడంతో ఆయనను పదవులు కొనసాగిస్తున్నారని అప్పారావు ఆరోపించారు. అదే క్రమంలో ప్రస్తుత కూటమి పాలకుల నాయకులు చెప్పిన ఏడు మందికి కూడా ఎండి అక్రమంగా ఉద్యోగాల నియమకం చేపట్టారని ఆయన ఆరోపించారు. ఎండి అక్రమాల పైన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు ఆయన వివరించారు.

మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-2 పోస్టుకు సారిపల్లి యువకుడు ఎంపిక

అభినందనలతో ముంచెత్తుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణుడై గ్రూప్-2 కేడర్‌లో ట్యాక్స్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దళిత వ్యవసాయ కూలీ కుమారుడైన లింగాల భాస్కరరావు తన తొలి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం విశేషం. వివరాల్లోకి వెళితే సారిపల్లి గ్రామానికి చెందిన లింగాల రామారావు, పున్నమ్మ దంపతుల కుమారుడు భాస్కరరావు, గతేడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన 10 పరీక్షకు హాజరై, ఈ నెల 12న ప్రకటించిన ఫలితాల్లో గ్రూప్-2 ఉద్యోగానికి ఎంపికయ్యారు. కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి(సీడీబీటీ) విభాగంలో ట్యాక్స్ అసిస్టెంట్‌గా నియామకం పొందారు. 8వ తరగతి వరకు సారిపల్లి గ్రామంలోనే విద్యనభ్యసించిన భాస్కరరావు, 9వ తరగతిలో నవోదయ విద్యాలయంలో ప్రవేశం పొందారు. అనంతరం ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. నిరుపేద రైతు కుటుంబానికి చెందిన భాస్కరరావు, నిరంతర కృషితో ఈ ఘనత సాధించారు. ఈ విజయంతో గ్రామస్తులు ఆయనకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. గ్రామ యువత భాస్కరరావును ఆదర్శంగా తీసుకుని, ఆయన వంటి విజయాన్ని సాధించాలని పెద్దలు సూచిస్తున్నారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్, టి ధర్మశ్రీ వెల్లడి

విశాలాంధ్ర-మెరకముడిదాం : 17వ తేదీ సోమవారం నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి. ధర్మశ్రీ వెల్లడించారు. ఉదయం 9. 30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 168 మంది రెగ్యులర్ విద్యార్థులు, 6గురు ప్రైవేట్ విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్‌లో 199 మంది రెగ్యులర్ విద్యార్థులు, మెరక ముడదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 260 మంది రెగ్యులర్ విద్యార్థులు మొత్తంగా 633మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మెడికల్, వాటర్, ఎలక్ట్రిసిటీ వంటి అన్ని సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్ 100 మీటర్ల వరకు అమల్లో ఉంటుందని ఈ సందర్భంగా తెలపడం అయింది.

తాటిపూడి పర్యాటక అభివృద్ధికి రూ.23 కోట్లతో ప్రతిపాదనలు

ఎంఎస్ఎంఇ సెర్ఫ్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర-గంట్యాడ : గొర్రెపోటి బుచ్చ అప్పారావు తాటిపూడి జలాశయం వద్ద ఏకో టూరిజం అభివృద్ధిలో భాగంగా 23 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఎం ఎస్ ఎం ఇ సెర్ఫ్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఇందులో రోప్ వే నిర్మాణం జలాశయానికి రెండు వైపులా కేబుల్ అండ్ సస్పెన్షన్ వంతెనను నిర్మించడానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు . రిక్రియేషన్ కోసము చిల్డ్రన్ పార్కు బర్డ్ స్పార్కు రెస్టారెంట్ అండ్ క్లబ్ హౌస్ ఓపెన్ ఇయర్ అంపి థియేటర్ తదితర పనుల కోసము పర్యాటక శాఖకు ఎప్పటికే 10.63 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు అలాగే పర్యాటక శాఖ ల వసతి సదుపాయాల కోసం ప్రస్తుతమున్న కాటేజ్‌లను ఆధునిక కరించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పోలిపల్లి అమ్మవారి జాతర ఆదాయం లెక్కింపు

గత ఏడాది ఆదాయం రూ.23.63 లక్షలు కాగా, ఈ ఏడాది రూ.26.60 లక్షలు

విశాలాంధ్ర-రాజాం : శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో గత ఎఏడాదిని పోలిస్తే ఈ ఏడాది నాలుగు లక్షల మేరకు అధిక ఆదాయం వచ్చిందని ఈవో బి.వి. మాధవరావు, తెలిపారు. దేవాదాయశాఖ ఇనెస్పెక్టర్ శ్యాంప్రసాద్ పర్యవేక్షణలో ఈవోలు మాధవరావు, శ్యామలరావు ల ఆధ్వర్యంలో గురువారం జాతర ఆదాయం లెక్కింపు జరిగింది. గత ఏడాది రూ. 23.63 లక్షల ఆదాయం రాగా, ఈ ఏడాది రూ. 26.60 లక్షలు ఆదాయం వచ్చింది. వంద రూపాయల టికెట్లు గత ఏడాది 5450 అమ్ముడవ్వగా ఈ ఏడాది 7777 టికెట్లు విక్రయం అయ్యాయి. మొక్కుబడి రూ. 10 టికెట్లు గత ఏడాది 24,435 అమ్ముడవ్వగా ఈ ఏడాది 26,670 విక్రయం అయ్యాయి. రూ. 50 టికెట్లు గత ఏడాది 1900 విక్రయం కాగా, ఈ ఏడాది 3035 విక్రయం అయ్యాయి. లడ్డూ ప్రసాదాలు గత ఏడాది 4982 అమ్ముడవ్వగా, ఈ ఏడాది 14784 అమ్ముడయ్యాయి. పులిహోర ప్రసాదాలు గత ఏడాది 10,394 అమ్ముడవ్వగా, ఈ ఏడాది 13,190 అమ్ముడయ్యాయి. హుండీ ఆదాయం గత ఏడాది రూ. 11.85 లక్షలు కాగా, ఈ ఏడాది 12.85 లక్షలు. విరాళాల ద్వారా గత ఏడాది రూ.87,176 రాగా, ఈ ఏడాది రూ.60,858 ఆదాయం వచ్చింది. లెక్కింపునకు అధికారులతోపాటు ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, స్థానిక పెద్దలు సలాది తులసీదాస్ మాస్టార్, వెంపల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి ఎస్‌బీఐకి ఏమైంది...?

ఉద్యోగుల తీరుపై ఖాతాదారుల అసహనం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈ నగరానికి ఏమైంది ఒకవైపు పొగ మరోవైపు మంచు, మూసి ఈ ప్రకటన నిత్యం మనం సినిమా హాల్లో వింటూ ఉంటాం.. తాజాగా ఈ ప్రకటన చీపురుపల్లిలో స్టేట్ బ్యాంక్ సేవలు రూపంలో హల్చల్ చేస్తుంది.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీపురుపల్లి శాఖకు ఏమైంది?.. వేలాదిమంది ఖాతాదారులు, కోట్లాది రూపాయల లావాదేవీలు, అన్నీ ఉన్నప్పటికీ ఉద్యోగుల తీరు పట్ల వినియోగదారుల ఫిర్యాదులు వెల్లువొత్తుతున్నడంతో చీపురుపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు ఏమైంది అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రాజశేఖర్ అనే వ్యక్తి ఉద్యోగుల తీరు పట్ల వినియోగదారులు విశాఖపట్నం జోనల్ స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడంతో ఏజీఎం సాయి అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగులను మందలించడం జరిగింది. ఏడాది క్రితం వరకు ఈ శాఖ నుండి సంతృప్తికరమైన సేవలు అందుకున్న వినియోగదారులు ఒక్కసారిగా విసుకుసందనం పట్ల ఆ శాఖ ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. చీపురుపల్లి శాఖలో సుమారు 15 మంది ఉద్యోగులు విధులు వారి వారి స్థాయిలో నిర్వహిస్తున్నప్పటికీ ఒక్కరు ఇద్దరు ఉద్యోగులు మినహా బ్యాంకు మేనేజర్ తో పాటు కలుపుకొని మిగిలిన వారంతా వినియోగదారుల ఆగ్రహానికి గురి కావడం విశేషం. ఈ మేరకు విశాఖపట్నం రీజియన్ ఏజీఎం సురేష్ ఉద్యోగులను వినియోగదారులను సమావేశపరచి వినియోగదారుల కష్టనష్టాలను అడిగి తెలుసుకోవడంతో పాటు బ్యాంకు ఉద్యోగులను కూడా హెచ్చరించడం జరిగింది, భవిష్యత్తులో ఎటువంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా సంబంధిత ఉద్యోగి పేరుతో పాటు తనకు ఫిర్యాదు చేయాలంటూ ఏజీఎం స్పష్టం చేయడంతో ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రధానంగా బ్యాంకు పనివాళ్లలో వినియోగదారులను పనిచేయకుండా కౌంటర్ల చుట్టూ వినియోగదారుడు విసిగి చెందిన వరకు ఉద్యోగుల తిప్పలు పెట్టడం పట్ల వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు పనిగా ముగియక ముందే ప్రధాన ద్వారాలు మూసివేసి వినియోగదారుని బయటికి పొమ్మను పోవడం పట్ల అధిక సంఖ్యలో వినోదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల ఫిర్యాదులపై స్పందించిన ఏజీఎం భవిష్యత్తులో ఇటువంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామంటూ వినియోగదారులకు భరోసా కల్పించారు. అంతేకాకుండా బ్యాంకు ఉద్యోగులు ఏ ఒక్కరైనా వినియోగదారుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఆయన హెచ్చరించారు.

శ్రీరామ నవమి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రయాణికులకు శుభవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం పుణ్యక్షేత్రంనకు శ్రీరామ సందర్భంగా విజయనగరం డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ బస్సులు ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం నాలుగు గంటల ముప్పై నిముషాలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం గం.05.00 లకు భద్రాచలం చేరుకుని తిరిగి 6న సాయంత్రం 17. 00 గంటలకు భద్రాచలంలో బయలుదేరి విజయనగరం చేరుతుందన్నారు కావున ఈ అవకాశాన్ని భక్తులందరూ కూడా వినియోగించుకుని ఆ శ్రీరాముని కళ్యాణ మహోత్సవానికి హాజరై ఆ శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు. మరిన్ని వివరాలకు, 9959225620, 9494331213 ఈ నంబర్లకు సంప్రదించాలన్నారు.

సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎక్కువ : డి.ఎస్.పి భవ్యరెడ్డి

విశాలాంధ్ర-బాడంగి : నేటి సమాజంలో మహిళలు యొక్క ప్రాధాన్యత చాలా ప్రాముఖ్యతని మహిళలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎక్కువ ప్రాధాన్తిస్తూ కుటుంబానికి సమాజానికి సహాయం గా ఉండాలని డిఎస్పి భవ్య రెడ్డి అన్నారు. స్థానిక ఎత్తికాన సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాబార్డ్ వారి సహకారంతో దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నాబార్డ్ డీడీఎం టీ నాగార్జున అధ్యక్షతన దీక్ష మహిళ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా డి.ఎస్.పి భవ్య రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ వారి కుటుంబంతో పాటు సమాజాన్ని అన్ని విధాల ముందుగా క్రమశిక్షణ తో కార్యక్రమాలు చేసిన ఎడల మహిళలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని ఆమె తెలిపారు. ఆమె సూక్ష్మంగా ఒక కథను వివరిస్తూ సమాజంలో మగవారికి ఆడవారికి ఉన్న తేడాను తెలియజేస్తూ సమాజంలో ఇద్దరు కూడా తగాదాలు లేకుండా సమతూనికంగా ఉండాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె తెలియజేశారు. నాబార్డ్ డి డి ఎం నాగార్జున మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందినప్పుడే దేశము కుటుంబము సమాజము బాగుపడుతుందని స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రతి మహిళ చేపట్టినప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. జట్టు ట్రస్ట్ సీఈఓ డి పారినాయుడు మాట్లాడుతూ మానవ జీవన విధానంలో కలిసి ఉంటేనే కుటుంబము అభివృద్ధి జరుగుతుందని అదేవిధంగా ప్రతి మహిళ ఆర్థికంగా సామాజికంగా సమాజంలో ముందుకు వచ్చి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉండాలని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ జీవన విధానంలో ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సూక్ష్మంగా వారి ఇంటి వద్దనే కూరగాయలు పండించుకోవాలని అలా అని పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె తెలిపారు. ఆర్ట్స్ సీఈఓ సన్యాసిరావు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆలోచనలను వారి హక్కులను ముందుకు వచ్చి సమాజాన్ని కి ఉపయోగపడే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏకలవ్య రాష్ట్ర సెక్రెటరీ గౌరీ మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ తేడా లేకుండా ఆడవారు సేవవంతో ఉండి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాబార్డ్ వారి సహకారంతో అందరి యొక్క సహాయ సహకారాలు తో ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం మహిళలందరూ వచ్చి పలు సంస్కృతిగా కార్యక్రమాలు చేయడం కోలాటం మరియు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టడం ప్రాచీన సాంస్కృతికి మంచి ప్రాధాన్యతని శాంతి వివరించారు. దీక్ష కార్యక్రమాలు పై సమాజంలో ఉపయోగపడే విధంగా సేంద్రియ వ్యవసాయ విధానంలో రైతులు వ్యవసాయం చేస్తే ఆరోగ్యానికి మంచిదని ప్రకృతిని కూడా కాపాడే విధంగా ఉంటుందని ఆమె వివరించారు. రైతుల యొక్క జీవన విధానంలో మెరుగుపరిచే విధంగా నాబార్డ్ సహకారంతో ఎఫ్ పి ఓ లు నాలుగు నిర్వహించడం జరుగుతుందని వాటిలో మహిళా రైతులను తీసుకొని వారికి పలు విధాల సాంకేతిక సలహాలు వ్యవసాయ విధానంలో పంట మార్పిడిలు వారి పండించిన పంటలను తిరిగి తీసుకుని గ్రేడింగ్ చేసి మార్కెటింగ్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డి.ఎస్.పి భవ్య రెడ్డి ను దీక్ష మరియు నాబార్డ్ వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో శిరీష్ కేజీబీవీ ప్రిన్సిపల్ హారిక డాక్టర్ ప్రత్యూష బ్యాంక్ క్యాషీర్ ప్రజ్ఞ అక్షయ సీఈఓ లక్ష్మీ పద్మ పార్వతి పలువురు మహిళలను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తారకేశ్వర్ పలువురు మహిళా సంఘాలు మహిళ రైతులు దీక్ష సిబ్బంది అక్షయ రైతుల జట్టు ధరణి ఉత్పత్తిదారుల సంఘాలు బ్రెడ్స్ సీఈఓ సుమన్ సిబ్బంది ఆర్ట్ సిబ్బంది పలువురు మహిళలు దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది.

పోలీసులు సమగ్ర దర్యాప్తు చెయ్యాలి : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఉత్సాహంగా ముచ్చటపడి కె.టి.ఎమ్.డ్యూక్, 250 బిఎస్6 మోటర్ బైక్ కొనుక్కుంటే వినియోగదారుల నుండి పూర్తిగా డబ్బులు తీసుకొని బైక్ ఇచ్చి వినియోగదారుల పేరుతో ఫోర్జరీ సంతకాలతో వారిపేరుతో షోరూం సిబ్బందే ఫైనాన్స్ తీసుకొని వినియోగదారుల ను ముప్పు తిప్పలు పెడితున్న విజయనగరం పట్టణములో ఉన్న కె.టి.ఎమ్ షోరూం పై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి బాధితుల కు తగిన న్యాయం చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రెండవ పట్టణ పోలీసులను కోరారు. గురువారం బాధితులు మొకర శ్రీనివాసరావు,చందక కోటేశ్వరరావు,భీశెట్టి ని కలిసి తమకు జరిగిన అన్యాయం తీరుని వివరించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ కె.టి.ఎమ్.షోరూం పెద్ద కుంభకోణానికి తెర తీసినట్టు కనిపిస్తుందని బైక్‌పై మోజుపడ్డ యువతను ఈ రకంగా మోసం చెయ్యడం సరికాదని, ఫెక్ ఎన్. ఓ.సిలు వినియోగదారుల కు ఇచ్చారని,వినియోగదారుల సంతకాలు లేకుండా ఫైనాన్స్ కంపెని డబ్బులు ఎవరికి చెల్లించిందో తెలియకుండా వినియోగదారుల ఇళ్లకు వెళ్లి డిమాండ్ చేస్తున్నారని మోసపోయిన వారి సంఖ్య ఎక్కువుగా ఉందని ఇది మంచి పద్ధతి కాదని రెండవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా బాధితులకు న్యాయం జరగలేదని త్వరలోనే మోసపోయిన వారితో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ని కలిసి వివరిస్తానని భీశెట్టి అన్నారు. మార్కెట్లో మోసాలకు అంతులేదని వినియోగదారులు ప్రతి కొనుగోలు,అమ్మకాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని భీశెట్టి కోరారు,

సురక్షితంగా డ్రైవింగ్ చేయాలి

రహదారి భద్రత నియమాలను పాటించాలి

డ్రైవింగ్ శిక్షణ పొందినవారికి సర్టిఫికేట్లను కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అందజేత

విశాలాంధ్ర-విజయనగరం : డ్రైవింగ్ నేర్చుకున్న వారంతా సురక్షితంగా డ్రైవింగ్ చేయాలనీ, అలాగే రహదారి భద్రత కోసం అమలులో నున్న నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. జి.ఎం.ఆర్ సంస్థ సి.ఎస్.ఆర్ క్రింద భోగాపురం మండలం గూడెపువలస, ఆర్ అండ్ ఆర్ కాలనీలకు చెందిన యువతకు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌లో నెల రోజులపాటు 50 మంది యువకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ పొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా గురువారం ఆయన ఛాంబర్ లో సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన వారంతా స్వయం ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. శిక్షణలో డ్రైవింగ్‌తో పాటు వాహన మరమ్మత్తులు, లీగల్ అంశాలు, రహదారి భారత, సైకాలజీ తదితర అంశాల పై కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని జి.ఎం.ఆర్ ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కర్రోతు బంగారురాజు, డి.ఆర్.డి.ఏ పి.డి కళ్యాణ చక్రవర్తి, ఏఎల్ డి.ఎం వై.డి. ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

నాడు ఉన్నత విద్యకు దూరం చేసి... నేడు ఉనికి కోసం ధర్నాలు

- పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రద్దు చేయలేదా...
- డిగ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెట్టింది వాస్తవం కాదా...
- చిక్కీలు, నోట్బుక్కులపై ఫోటోలు పెట్టి ప్రచార ఆర్భాటం చేసుకోలేదా
- వైసిపి నేతలను ప్రశ్నించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి : నాడు అధికారంలో పేదలను ఉన్నత విద్యకు దూరం చేసి, నేడు ఉనికిని కాపాడుకోవడానికి వైసిపి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించిందని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖను పూర్తిగా భ్రష్టు పట్టించి ఇప్పుడు ధర్నాలు చేయడంతో ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలకులు జీవోలు ఇచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు అనేది నిజం కదా. ధర్నాలు చేస్తున్న వైసిపి నేతలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ ను రద్దు చేసి పేదలకు అన్యాయం చేయలేదా అని ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చే చిక్కీలు, గుడ్లు పై జగన్ ఫోటోలు, స్టికర్లు వేసుకొని ప్రచార ఆర్భాటాలకు పోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను విడతల వారీగా కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. విద్యాలయాలలో పార్టీ రంగులకు అతీతంగా విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు, యూనిఫారాలను సరఫరా చేయడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన దిశగా లోకేష్ గారు అడుగులు వేగంగా వేస్తున్నారనిన్నారు. విద్యా శాఖలో అనాలోచిత విధానాలను అమలు చేసి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. వైసిపి పార్టీని ప్రజలు మర్చిపోతుండడంతో ఆ పార్టీ నాయకులు హడావిడిగా ధర్నాలు పేరుతో రోడ్డు ఎక్కుతున్నారన్నారు.

ఏకాగ్రతతో పరీక్షలు రాయండి

ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఆనందమూర్తి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే విజయం వరిస్తుందని ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఆనందమూర్తి అన్నారు. గురువారం నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రధానోపా ధ్యాయులు సిహెచ్ ఆనందమూర్తి ప్రసంగిస్తూ విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకమని ఈ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధిస్తే పై తరగతి లకు వెళ్లేందుకు ఈ మార్కులు దోహదం చేస్తాయని వివరించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను స్మరించుకుని ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ, ఎం రమేష్ కుమార్, ఎం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లకు రంగంలోకి ఉన్నతాధికారులు

విశాలాంధ్ర-విజయనగరం : ఆస్తిపన్ను మొండి బకాయిలు వసూళ్ళకై నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. కమీషనర్ పల్లి నల్లనయ్య ఓవైపు, సహాయ కమిషనర్ కే.అప్పలరాజు మరోవైపు ఇలా నగరవ్యాప్తంగా పర్యటిస్తూ మొండి బకాయిలను వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు. దీర్ఘకాలంగా అధిక మొత్తంలో బకాయి పడ్డ పన్నులను వసూలు చేసేందుకు నడుం బిగించారు. ఇన్నాళ్లు అడ్మిన్ కార్యదర్శులతోను, బిల్ కలెక్టర్లతోనూ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లతోనూ మొండి బకాయిలను వసూలు చేసే బాధ్యతను కమిషనర్ పల్లి నల్లనయ్య వారికి అప్పగించారు. బకాయిలు వసూలుకై తరచూ వారంతా వెళ్లినప్పటికీ బకాయిదారులు పెడచెవిన పెట్టారు. దీంతో పన్ను బకాయిలు లక్షల్లో చేరుకున్నాయి. అవి వారికి గుదిబండగా మారాయి. అయితే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారుల ఆదేశాలతో శతశాతం పన్ను వసూలే లక్ష్యంగా కమీషనర్ పల్లి నల్లనయ్య ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. దీంతో మొండి బకాయిలు, దీర్ఘకాల బకాయిల వసూళ్ళకై జల్లెడ పడుతున్నారు. ఉన్నతాధికారులు ఎప్పుడైతే మొండి బకాయిదారులకు వద్దకు వెళ్తున్నారో, వారంతా తక్షణమే పనులు చెల్లిస్తున్నారు. కొంతమంది నగదు రూపంలో మరి కొంతమంది చెక్కుల రూపాయల బకాయిలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరాభివృద్ధికి ప్రజలు చెల్లించే పన్నులే ముఖ్యమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అయితే ఇంతవరకు పన్నులు చెల్లించాలని వివిధ మార్గాల ద్వారా ఆస్తి పన్నుదారులకు చైతన్యం కల్పించినప్పటికీ కొంతమంది పెడచెవిన పెట్టడంతో ఆయా బకాయిలు అధిక మొత్తంలో పేరుకుపోయాయి అన్నారు. దీనిపై గత నెల రోజులుగా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, బృందాలను ఏర్పాటు చేసి పన్ను వసూళ్ళను ముమ్మరం చేస్తున్నామన్నారు. కావున బకాయిదారులందరూ తమ ఆస్తి, ఖాళీ స్థలముల పన్నులు, నీటి చార్జీలు, డి&ఓ ట్రేడ్ లైసెన్సులను తక్షణమే చెల్లించి సహకరించాలని కోరారు.

ఘనంగా ముత్యమాంబ ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని దేవాడ గ్రామదేవత శ్రీ ముత్యమాంభ అమ్మవారి ఆలయ ప్రధమ వార్షికోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు, ఆలయకమిటీ, యువత ఆద్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. దేవాడ, కొనమసివానిపాలెం తదితర గ్రామాలనుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించారు. మద్యాహ్నం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆద్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సాయంత్రం తీర్ధమహోత్సవంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీ చైతన్య స్కూల్లో జోనల్ స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-గరివిడి : పట్టణంలో యల్ఐసి ఆఫీస్ పక్కన రత్న చంద్ నగర్ ప్రాంగణం లో శ్రీ చైతన్య స్కూల్లో జోనల్ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశారు. చీపురుపల్లిలో నూతనంగా ప్రారంభం కాబోతున్న శ్రీ చైతన్య స్కూల్లో శ్రీకాకుళం విజయనగరం పార్వతిపురం మన్యం జిల్లాల గల శ్రీ చైతన్య స్కూల్లో సంయుక్తంగా నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ 2024-25 గురువారం ఆవరణంలో ప్రారంభించడం జరిగింది. ఈ వేడుకలకి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, డీఎస్పీ ఎస్. రాఘువులు శ్రీ చైతన్య ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎ.జి.ఎమ్ ఎమ్.వి సురేష్ హాజరయ్యారు. అలాగే గెస్ట్ ఆఫ్ ఆనర్ శ్రీ చైతన్య స్కూల్ రీజనల్ ఇన్చార్జులు మరియు విజయనగరం పార్వతిపురం ఇంచార్జ్ వి శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా రీజనల్ ఇంచార్జ్ రామ్ నాయుడు మరియు కోఆర్డినేటర్ బాలరాజు, వెంకటరమణ, అప్పారావు, మనోహర్, మూడు జిల్లాల ప్రిన్సిపాల్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎమ్మెల్సీ గాదే మాట్లాడుతూ విద్యతో పాటుగా క్రీడ విభాగంలో ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్యంగా ఉండొచ్చు అని తెలియజేశారు. అలాగే డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడ పట్ల అభిరుచి పెంచుకొని క్రీడ విభాగంలో ఉన్నతమైన అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. శ్రీ చైతన్య ఎ.జి.ఎమ్ సురేష్ మాట్లాడుతూ క్రమశిక్షణకి గేమ్స్ ఉపయోగపడతాయని, వివిధ పోటీల్లో పాల్గొని విజేతలు పొందిన వారికి బహుమతులు అందజేశారు. రీజనల్ ఇంచార్జ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలో విద్యార్థులకు మానసిక వికాసానికే దోహదపడతయని అన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి శ్రీ చైతన్య ఏవో ఎస్ అప్పల్ నాయుడు, జోనల్ పి ఈ టి లు గోవింద వాసు నాయుడు హేమంత్ బసవరాజు మరియు పిఆర్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీముత్యాలమ్మ తీర్థ మహోత్సవం

ప్రత్యేక ఆకర్షణగా బండ్ల వేషాలు... అలరించిన తీన్మార్, మహిళా కోలాటాలు

సంగిడి రాళ్ల పోటీలో బల ప్రదర్శన చేసిన వస్తాదులు

యువతను ఆకట్టుకున్న డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామ ఇలవేల్పు దేవత శ్రీ ముత్యాలమ్మ తీర్ధ మహోత్సవం మొదటిరోజు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. మొదటి రోజు తీర్థ మహోత్సవాన్నిపురస్కరించుకొని గ్రామంలోని భక్తులు వేకువజాము నుండే అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకాలు ధూప,దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు తమ మొక్కులలో భాగంగా పలు రకాల దైవ వేషాలతో వేసిన బండ్ల వేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి ఏర్పాటు చేసిన తీన్మార్ మహిళా కోలాటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం 3 గంటల నుంచి ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర సంగడి రాళ్ల పోటీలో వస్తాదులు పాల్గొని తమ బలాలను ప్రదర్శించి తీత,ఫోటు,ఇసురు విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు చేతుల మీదగా నగదు బహుమతులు అందజేశారు. అనంతరం రాత్రి 8గంటలకు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఈవెంట్స్ వారి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువతను ఆకట్టుకుంది. అదేవిధంగా శుక్ర శని ఆదివారాల్లో నిర్వహించే రెండు మూడు రోజుల తీర్థ మహోత్సవాన్ని కూడా చుట్టుపక్కల గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు కోరారు.

భక్తిని చాటుకున్న ధర్మవరపు కుటుంబ సభ్యులు

ముత్యాలమ్మ తల్లికి వెండి కిరీటం, బంగారు నేత్రాల బహుకరణ

హర్షం వ్యక్తం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామానికి చెందిన ధర్మవరపు కుటుంబసభ్యులు తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ ఇలవేల్పు దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లికి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ధర్మవరపు అబ్బాయి జ్ఞాపకార్థం ఆయన సతీమణి వరహాలమ్మ, కుమారులు ధర్మవరపు సత్తిబాబు, ధర్మవరపు సన్యాసిరావు (చిన్న),వెండి కిరీటం, బంగారు నేత్రలను బహుకరించి వారి కుటుంబానికి అమ్మవారిపై ఉన్న భక్తిని చాటుకున్నారు. ఈ కుటుంబ సభ్యులు గత సంవత్సరం అమ్మవారికి ప్రసాద వితరణ గావించిన విషయం అందరికీ తెలిసినదే. ఈ కార్యక్రమంలో ప్రసాద్,అవతారం,అంజి, బుచ్చమ్మ గారి రాము,పాపమ్మ గారి రాము,జాగరపు దేముడు, గొర్రి పోటు రోహిణి కుమార్,శివ, పైడిరాజు తదితర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలంలోని ప్రభుత్వ పాటశాలల్లో 6, 7, 8, 9 తరగతుల్లో చదువుతున్న బాలికలకు ఆటలపై మక్కువ కలిగించేందుకుగానూ టిషర్టు, సాక్షులు, బూట్లు, చేతి రుమాలు వంటి ఉపకరణాలను హెచ్సీసిఎల్, మహింద్రా అండ్ మహింద్రా వారి ఆర్థిక సౌజన్యంతో, నాంది ఫౌండేషన్‌వారి ఆధ్వర్యంలో పాటశాలల ప్రధానోపాద్యాయుల చేతులమీదుగా పంపిణీ చేసారు. అర్ధాన్నపాలెం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ పారిజాతం, పాటశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మళ్ళ రాము, వైస్ చైర్మన్ గౌరీ తదితరుల చేతులమీదుగా పంపిణీ చేసారు. కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి-2 బండారు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.ఈశ్వరరావు విద్యార్థినిలకు అందజేయగా, దెందేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు కే.కృష్ణంరాజు చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమాల్లో ఫౌండేషన్ ప్రతినిధులు సునీత, భాను, ప్రతిమ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల్లో సామరస్య వాతావరణం

టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పట్టణాలు, గ్రామాల్లో తరచుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అన్నివర్గాల ప్రజల్లో సామరస్య వాతావరణం నెలకొంటుందని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని కొండపేటలో ఉన్న గ్రామదేవత శ్రీ పూడమ్మతల్లి ఆలయ ఆరవ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఆల్తి శ్రీనివానరావు, నడిపేన నారాయణరావు ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, హెూమాలు జరిపించారు. కార్యక్రమంలో పాల్గొన్న సువ్వాడ వనజాక్షి, టీడీపీ జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి తదితరులకు అర్చకులు కామేశ్వర శర్మ ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వనజాక్షి ప్రారంభించారు. కార్యక్రమంలో మజ్జి రాంబాబు, ఆల్తి తేజ, ముడిమంచి లక్ష్మణరావు, బైరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల భరతం పట్టేందుకు ప్రత్యేకంగా శక్తి టీమ్స్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ తో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు కార్యాలయంలో మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో శక్తి టీమ్స్ ను జిల్లాలోఏర్పాటు చేసామన్నారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో సందర్శించి, మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో విజయనగరం, బొబ్బిలి, రాజాం పట్టణాలలో ఆరుగురు పోలీసు సిబ్బందితో ఐదు బృందాలుగా 30మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసామని, ఒక్కొక్క బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తారని జిల్లా తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ కొరకు గతంలో ప్రత్యేకంగా కేటాయించిన ద్విచక్ర వాహనాలను, ఫోర్ వీలర్ను పెట్రోలింగ్ వాహనాలను వినియోగించాలన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్కు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్తో సంఘటన స్థలంకు వెళ్ళే తమతోపాటు ట్యాబ్లను కూడా వెంట తీసుకొని వెళ్ళాలని, బాడీ వోర్న్ కెమెరాలను ధరించాలన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శక్తి టీమ్స్‌ను ఆదేశించారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి, వారి మొబైల్స్‌లో యాప్ను నిక్షిప్తం చేయడం, రిజిస్ట్రేషను చేయాలన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించాలన్నారు. ఈ బృందాల పని తీరును జిల్లాలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత పర్యవేక్షిస్తారని, మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు నోడల్ అధికారిగా ఉంటారన్నారు. అంతేకాకుండా, శక్తి టీమ్స్‌ని తీరును రాష్ట్ర డిజిపి కార్యాలయం కూడా పర్యవేక్షిస్తుందని, వారి ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ శక్తి టీమ్స్ కు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, శక్తి టీమ్స్ సభ్యులు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం ఉధృతం : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ నగర కేంద్రంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు మయూరి కూడలి నుంచి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పూడి రామ్మోహన్ గారు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు కలిపి విద్యార్థులకు దాదాపు 3680 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ పెట్టిందని తక్షణమే ఆ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్థుల ఆందోళన ఫలితంగా దశలవారీగా విడుదల చేస్తామన్న ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటికీ విడుదల చేసిన దాఖలాలు లేవని విమర్శించారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు న్యాయం చేయాలని, కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్ రద్దుచేసి యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయని యెడల విద్యార్థులు అందరినీ ఏకం చేసి పోరాటం చేస్తామని, గత ప్రభుత్వానికి ఏ విధంగా అయితే బుద్ధి చెప్పామో అదేవిధంగా పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి రాము సిహెచ్ వెంకటేష్ లు మాట్లాడుతూ ఉపకార వేతనాలు విడుదల కాక జిల్లాలో డిగ్రీ కళాశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలలో హాల్ టికెట్స్ ఇచ్చే పరిస్థితి లేదని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జె రవికుమార్, కె జగదీష్, పి రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి శిరీష , కే రాజు జిల్లా కమిటీ సభ్యులు సూరిబాబు, జయ మరియు నాయకులు గుణ ,మురళీ తదితరులు పాల్గొన్నారు.